వ్యాపారి రాము హత్య కేసు నిందితురాలిపై ఫిర్యాదు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ హత్య కేసులో నిందితురాలైన హిమాంబి, ఆమె కుమార్తె నాజీమా మోసంపై ఓ వ్యాపారి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కడప జిల్లాకు చెందిన బత్తిని ధర్మారెడ్డి వ్యాపారి. రియల్టర్ సింగోడి రాము హత్య కేసులో నిందితురాలైన హిమాంబి లక్ష్మీ నరసింహనగర్‌లో ఉన్న 60 గజాల స్థలంలోని తన ఇంటిని అమ్మకానికి పెట్టింది. 2020లో ధర్మారెడ్డి ఆ ఇంటిని కొనుగోలు చేశాడు. ఆ తర్వాత కరోనా రావడంతో మూడు నెలలు ఉండడానికి అవకాశం ఇవ్వాలని హిమాంబి ఆమె కుమార్తె నజీమా కోరారని, ఇంటి అద్దె కూడా చెల్లిస్తామని చెప్పారన్నారు. తరువాత ఇల్లు ఖాళీ చేయకపోగా తనను దూషించడం మొదలు పెట్టారని తెలిపారు. దీంతో ధర్మారెడ్డి కోర్టును ఆశ్రయించాడు. కోర్టు ఆదేశాల మేరకు పోలీస్ బందోబస్తు మధ్య ఇంటిని ఖాళీ చేయించేందుకు ప్రయత్నించగా రౌడీషీటర్ల సాయంతో హిమాంబి ఇంటిని ఖాళీ చేయలేదు. ప్రస్తుతం హత్య ఉదంతం అనంతరం హిమాంబి, ఆమె కుమార్తె నాజీమా లీలలు బయటకు రావడంతో తనకు న్యాయం చేయాలని ధర్మారెడ్డి పోలీసులను ఆశ్రయించాడు.

అర్హులందరూ పథకాలను వినియోగించుకోవాలి


చెక్కులు అందజేస్తున్న మేయర్ విజయలక్ష్మి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): అర్హులైన వారందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బంజారాహిల్స్ లోని క్యాంపు కార్యాలయంలో డివిజన్ చెందిన 60 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం ఆమె పంపిణీ చేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల వివాహాలకు కల్యాణలక్ష్మి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. డివిజన్ పరిధిలో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే వారికి సహాయం అందించేందుకు తన కార్యాలయం సిబ్బంది ఎప్పుడు సిద్ధంగా ఉంటారని ప్రకటించారు.

జూబ్లీహిల్స్ ఏసీపీగా నరసయ్య బాధ్యతల స్వీకారం


ఏసీపీ నర్సయ్యను అభినందిస్తున్న దృశ్యం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ డివిజన్ ఏసీపీగా నరసయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఏసీపీ హరిప్రసాద్ బదిలీపై పశ్చిమ మండలం ట్రాఫిక్‌కు వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన నరసయ్య జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, ఫిలింనగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిబ్బందిని పరిచయం చేశారు.


డాన్‌బాస్కో జాబ్‌మేళాలో 52 మందికి ఆఫర్


జాబ్‌మేళాలో పలు సంస్థల ప్రతినిధులు

సనత్‌నగర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్, నేషనల్ కెరీర్ సర్వీస్, డాన్‌బాస్కో సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 52 మందికి ఉద్యోగాలు వచ్చాయని నిర్వాహకులు ఇవాన్‌వాజ్ తెలిపారు. సెయింట్ థెరిసా చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాబ్‌మేళాలో 8 సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారని, ఇంటర్వ్యూలకు వచ్చిన 110 మందిలో 52 మందికి నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ జాబ్‌మేళాలో డీఎస్‌కే డైరెక్టర్ శరత్, కె.విజయ్ కుమార్‌లతోపాటు నిరుద్యోగులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగి ఖాతా నుంచి రూ.96 వేలు మాయం

యూసు‌ఫ్‌గూడ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఉద్యోగి అకౌంట్ నుంచి 96,200 రూపాయలు ఆన్‌లైన్‌లో నేరగాళ్లు కాజేశారు. ఈ సంఘటనపై మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కళ్యాణ్‌నగర్ వెంచర్-1 అల్వాన్సా స్కూల్ ఎదురుగా నివాసం ఉండే కూచిమంచి సత్యనారాయణమూర్తి రిటైర్డ్ విద్యుత్ శాఖ ఉద్యోగి. జనవరి 24వ తేదీ సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో అతడి అకౌంట్ నుంచి రూ.96,200 ట్రాన్స్‌ఫర్ అయినట్లు ఎస్ఎంఎస్ వచ్చింది. దీంతో సత్యనారాయణ మూర్తి ఐసీఐసీఐ బ్యాంకుకు వెళ్లి విచారించగా అది ఫ్రాడ్ ట్రాన్సాక్షన్ జరిగినట్లు నిర్ధారణ అయింది. దీంతో సైబర్ క్రైం పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు. దీనిపై మధురానగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


రెహ్మత్‌నగర్‌లో పర్యటిస్తున్న ఆర్డీఓ రవి, తహసీల్దార్ నయీముద్దీన్

త్వరలోనే అర్హులకు డబుల్ బెడ్‌రూంలు


యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): రెహ్మత్‌నగర్ డివిజన్‌లో శుక్రవారం అధికారులు పర్యటించారు. ఆర్డీవో టి.రవి, ఖైరతాబాద్ తహసీల్దార్ ఎండీ నయీముద్దీన్, కార్పొరేటర్ సీఎన్‌రెడ్డిలు డివిజన్‌లోని ఎస్పీఆర్‌హిల్స్ కమలానగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందలేదని బాధితులు నిరసన తెలిపిన విషయం గురించి మాట్లాడారు. నిర్మాణం చేసేటప్పుడు తమ స్థలాలు తీసుకుని కొందరికి ఇళ్లు కేటాయించి, కొందరికి కేటాయించలేదని, అద్దెలు కట్టుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇళ్లు ఇప్పించాలని బాధితులు కోరారు. దీంతో అధికారులు రెండు వారాల్లో అర్హులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్లేగ్రౌండ్‌ను పరిశీలించారు.


వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

కార్మికనగర్‌లో వికసిత్ భారత్

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్ డివిజన్ కార్మికనగర్ ఆటో స్టాండ్ వద్ద బీజేపీ డివిజన్ అధ్యక్షుడు కనకరాజ్, సీనియర్ నాయకులు మల్లేష్‌గుప్తాల ఆధ్వర్యంలో వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వైద్యులు మాధురి ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. అంతే కాకుండా ఆధార్‌కార్డు మార్పులు చేర్పులు చేశారు. జీరో బ్యాంక్ అకౌంట్‌లు కూడా ఏర్పాటు చేశారు.

ప్రతీ సినిమాలో అంబేడ్కర్ చిత్రపటం పెట్టాలి


శంకరశాస్త్రికి వినతిపత్రం అందజేస్తున్న సుమన్‌మాదిగ

బంజారాహిల్స్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రతి తెలుగు సినిమాలో అంబేడ్కర్ చిత్రపటం తప్పక ఉండాలని సర్క్యులర్ జారీ చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం సుమన్ మాదిగ శుక్రవారం తెలుగు ఫిలిం చాంబర్ అసోసియేషన్ సభ్యులు శంకర శాస్త్రికి వినతిపత్రం అందజేశారు. దళిత, బడుగు, బలహీనవర్గాలే సినిమాలు ఎక్కువ చూస్తారని, సినిమా షూటింగ్‌లలో పోలీస్‌స్టేషన్, విద్యాసంస్థలు, పేదలకు ప్లాట్లు, భూమి పంచే సందర్భాల్లో అంబేడ్కర్ చిత్రపటం, విగ్రహాలు ఉండేలా చూడాలని చిత్ర పరిశ్రమలోని డైరెక్టర్‌లు, నిర్మాతలు, హీరో, హీరోయిన్, నటీనటులకు సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో సమితి రాష్ట్ర నాయకులు జి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెట్‌తోనే ఎన్నికలు నిర్వహించాలి

నేడు ఇందిరాపార్కు వద్ద మహాధర్నా



ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నర్సింగరావు, శంకర్ తదితరులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎన్నికల్లో ఈవీఎంలపై నమ్మకం లేదని, వాటి స్థానంలో బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని అంబేడ్కర్ ఎస్సీ, ఎస్టీ సమాఖ్య జాతీయ సెక్రటరీ జనరల్ ఎం.నర్సింగరావు డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం ఈనెల 18న ఇందిరాపార్కు వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి జి.శంకర్, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రాజలింగం, పి.జగన్నాథంలతో కలిసి ఈనెల 18న ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న మహాధర్నా కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఎన్నికల్లో ఈవీఎంలపై నమ్మకం లేదని, వాటి స్థానంలో బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని తొలగించి మనుధర్మశాస్త్రం తేవాలని కుట్రలు చేస్తోందని ఆరోపించారు. బీసీ, ఓబీసీ, మైనార్టీలకు చట్టసభల్లో ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల పాలసీని రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ పరిధిలోకి తేవాలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, ఈవీఎంల రద్దు, తదితర డిమాండ్ల సాధన కోసమే ఈనెల 18న మహాధర్నాను చేపట్టామన్నారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం ఫ్రంట్ చైర్మన్ ఎండి సనాఉల్లాఖాన్, దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి పి.కల్పన, వినయ్‌కుమార్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలి

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్


ధర్నా కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు

సనత్‌నగర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సమ్మెకు నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులు, సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మద్దతు తెలిపారు. శుక్రవారం కార్మిక, రైతు సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ నిమ్స్‌లో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాలడుగు భాస్కర్ హాజరై ప్రసంగించారు. ఎన్నికలకు ముందు బీజేపీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు కాలేదని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ప్రతీ సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చేసిన వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహులు మాట్లాడుతూ.. నిమ్స్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇందిరాపార్కు వద్ద జరగనున్న మహాధర్నాలో నిమ్స్ కాంట్రాక్టు కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని తెలిపారు. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్, నిమ్స్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షుడు ఎం.వెంకటేష్ కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

● కార్మిక సంక్షేమ చట్టాలను రక్షించాలి

బోరబండ: కార్మికుల హక్కులను, సంక్షేమ చట్టాలను రక్షించాలని ప్రజా సంఘాల నాయకులు టిసాయిశేషగిరిరావు అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బోరబండ, మోతీనగర్, యూసుఫ్‌గూడ లేబర్ అడ్డాల నుంచి కార్మికులు ఇందిరా పార్క్ ధర్నాచౌక్‌కు తరలివెళ్లారు. ప్రసాద్, రమణ, కృష్ణ, రవి పాల్గొన్నారు.

● కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

ఖైరతాబాద్: దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా శుక్రవారం ఆలిండియా యునైటెడ్ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో జరిగిన ధర్నాలో యూనియన్ అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీతో పాటు అన్ని విభాగాల్లో పని చేస్తున్న కార్మికులందరికీ కనీస వేతన పద్ధతిని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ హామీ మేరకు కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సర్కిల్-17 ఉపకమిషనర్‌కు అందజేశారు. ధర్నాలో ఏఐయూటీయూసీ యూనియన్ నాయకులు తేజ, హేమ, బాబురావు, జ్యోతి, అంజనేయులు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.


ధర్నాచౌక్‌కు తరలివెళ్తున్న సీఐటీయూ నాయకులు



నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐయూటీయూసీ ప్రతినిధులు

నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీగా శంకర్‌రాజు


శంకర్‌రాజు

బేగంపేట, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీగా శంకర్‌రాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బేగంపేట టీటీఐ ఏసీపీగా ఉన్న అయన బదిలీపై రాగా ఇక్కడ విధులు నిర్వహించిన ఏసీపీ మధుసూదన్ చౌటుప్పల్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శంకర్‌రాజు మాట్లాడుతూ.. సికింద్రాబాద్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చేయడంతో పాటు ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కింది స్థాయి అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటానన్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవన్నారు.

రేపు ఉచితంగా ఆస్ట్రేలియా అడ్మిషన్ డే

పంజాగుట్ట, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆస్ట్రేలియా దేశంలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థుల కోసం ఈనెల 18న సోమాజిగూడలోని సంస్థ కార్యాలయంలో ఉచితంగా ఆస్ట్రేలియా అడ్మిషన్ డే నిర్వహిస్తున్నట్లు యూని ఎక్స్ పర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆపరేషన్ హెడ్ ఉమా గురువారం తెలిపారు. ఆస్ట్రేలియాలో చదువుకోవాలనుకునే విద్యార్థులకు మంచి అవకాశమన్నారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు, తల్లిదండ్రులు వీసా రిక్రూట్‌మెంట్స్, అడ్మిషన్ రిక్రూట్‌మెంట్స్, స్కాలర్‌షిప్ ఆప్షన్స్, లాంగర్ స్టే బ్యాక్ ఆప్షన్స్, ట్రావెల్ అప్డేట్స్ తదితర అంశాలపై నేరుగా వర్సిటీ ప్రతినిధులతో చర్చించి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. వివరాల కోసం 9912328645లో సంప్రదించాలని తెలిపారు.

ఆయుర్వేద వైద్యుడి మరో మోసం

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆయుర్వేద మందులతో పక్షవాతం పూర్తిగా తగ్గుతుందని, లేనిపక్షంలో డబ్బు తిరిగి ఇస్తానని రూ.2.83 లక్షలు తీసుకుని పరారైన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మోతీనగర్ స్నేహపురికాలనీలోని సాయిశ్రీనివాస నెస్ట్‌లో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి షేక్ ఖాజావలి, సుబాన్‌బీ దంపతులు ఉంటున్నారు. సుబాన్‌బీకి 2022లో బ్రెయిన్ హ్యామరేజి రావటంతో శస్త్రచికిత్స నిర్వహించారు. అప్పటి నుంచి ఆమెకు కాళ్లు, చేతులు, నోరు పని చేయకపోవంతో మంచం పైనుంచి లేవలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆరు నెలల క్రితం రామయ్య అనే వ్యక్తి ఆయుర్వేద మందులతో పక్షవాతం తగ్గుతుందని ఖాజావలికి తెలిపారు. మరునటి రోజు శంకరయ్య అనే వ్యక్తి ఖాజావలి ఇంటికి వచ్చి మందులతో పక్షవాతం పూర్తిగా తగ్గుతుందని కొబ్బరినూనె, కరివేపాకు తదితరాలతో ఆయిల్ వేడిచేసి ఒక గిన్నెలో తీసుకుని దానితో కళ్యాణ్‌నగర్ చౌరస్తాలోని బాలాజీ ఆయుర్వేద షాపుకు ఖాజావలిని తీసుకెళ్లాడు. అక్కడ ఆనంద్ అనే వ్యక్తిని పరిచయం చేశాడు. ఆయుర్వేద మందులతో పక్షవాతం పూర్తిగా తగ్గిపోతుందని, తగ్గకపోతే డబ్బు తిరిగి ఇస్తానని ఆనంద్ నమ్మబలికాడు. దీంతో ఖాజావలి మందులు కోసం తన భార్య నగలు తాకట్టుపెట్టి రూ.2,83,500 చెల్లించి మందులు తీసుకున్నాడు. రెండు నెలలు వాడినా ఫలితం లేకపోగా తన భార్య సుబాన్‌బీ మరింత నీరసపడిపోయింది. దీంతో వారికి ఫోన్ చేయగా వేరే ప్రాంతంలో ఉన్నానని తరువాత కలుస్తానని చెప్పాడు. మూడు నెలలు దాటినా ఎలాంటి సమాచారం లేదు. దీంతో బాలాజీ ఆయుర్వేద దుకాణం వద్దకు వెళితే మూసేసి ఉంది. చుట్టుపక్కల వారిని అడిగితే రెండు నెలల నుంచి దుకాణం తెరవడం లేదని తెలిపారు. తాను మోసపోయానని తెలుసుకున్న ఖాజావలి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. కాగా ఆనంద్ మోసం చేశాడని మూడో ఫిర్యాదు రావడం గమనార్హం.

ఇంటి యజమానిపై బండ్ల గణేశ్ కొడుకు ఫిర్యాదు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి బెదిరింపులకు పాల్పడ్డారని షేక్ నౌహీరాపై బండ్ల గణేశ్ కుమారుడు హరీష్ ఫిల్మ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిల్మ్‌నగర్‌లోని సైట్-2 రోడ్‌నెం.13లోని షేక్ నౌహీరా ఇంటిలో 2021 నుంచి బండ్ల గణేశ్ కుటుంబం అద్దెకు ఉంటుంది. అయితే 2023లో ఇలు అమ్ముతామని నౌహీరా చెప్పటంతో మూడు కోట్లు చెల్లించారు. ఆ తరువాత మిగతా డబ్బు కోసం ఏర్పాట్లు చేసుకుంటుండగా ఆ ఇల్లు ఈడీ కేసులో ఉందని తెలిసింది. అనంతరం మిగతా డబ్బు ఇవ్వాలని ఈడీ కేసు క్లియర్ చేసి రిజిస్టర్ చేస్తానని చెపుతుంది. అయితే ఈనెల 15వతేదీ మధ్యాహ్నం షేక్ నౌహీరా పది మందితో అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి వెంటనే ఇల్లు ఖాళీ చేయాలంటూ బెదిరింపులకు పాల్పడ్డారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గోశాలలో మంత్రి కొండా సురేఖ


గోశాల వద్ద మనుమడితో మంత్రి

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్ ఎస్పీఆర్‌హిల్స్ ప్రతిభానగర్‌లోని సీతారామాంజనేయస్వామి దేవాలయాన్ని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ సందర్శించారు. శుక్రవారం ఉదయం ఆలయానికి వచ్చిన ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులు ఆలయ అభివృద్ధి గురించి కోరగా ఆలయానికి కమిటీ వేయాలని ఆ తరువాత అభివృద్ధి విషయంలో సహకారం చేస్తామని తెలిపారు. అనంతరం ఆలయం పక్కనే ఉన్న సనాతనధర్మ గోశాలలో ఆవులకు మేత వేశారు. తన మనుమడితో ఆవు దూడకు మేత అందిస్తూ గడిపారు.

ఐస్‌తో కార్వింగ్ చేసిన విద్యార్థులు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్‌లోని రీజెన్సీ కాలేజీ విద్యార్థులు శుక్రవారం కాలేజీ వద్ద ఐస్‌పై రకరకాల ఆకృతులు కార్వింగ్ చేసి ఆకట్టుకున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరును ఐస్ బార్లతో కార్వింగ్ చేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శన స్థానికంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. క్షణాల్లోనే కరిగిపోయే బట్టర్, ఐస్‌లపై అందమైన ఆకృతులను తీర్చిదిద్దే ప్రక్రియను నేర్పిస్తుంటామని, ఇది హోటల్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్‌లో ఒక భాగమని అన్నారు. ఐస్, బట్టర్‌ల పైనే కాకుండా కూరగాయలు, ఫ్రూట్స్ కార్వింగ్‌లో కూడా విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. త్వరలోనే ఐస్, బట్టర్‌లతో ఓ ప్రదర్శన నిర్వహించబోతున్నామని అన్నారు.



ఐస్‌తో వీ లవ్ రేవంత్ పేరును కార్వింగ్ చేసిన విద్యార్థులు

ఉరేసుకుని యువతి ఆత్మహత్య

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఉరేసుకుని యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. యూసుఫ్‌గూడ యాదగిరినగర్‌లో నివసించే నందకుమార్, సూకారత్నం దంపతుల కుమార్తె పూజ(23) ఉద్యోగ ప్రయత్నం చేస్తున్నది. 15వ తేదీన తల్లి సూకారత్నం ఇంటి పనులు చేసుకుంటూ ఉండగా పూజ గదిలోకి వెళ్లి తలుపు వేసుకుంది. కాసేపటి తరువాత సూకారత్నం పిలిచినా పలకలేదు. చుట్టుపక్కల వారిని పిలిచి బలవంతంగా తలుపు తెరచి చూశారు. అప్పటికే పూజ ఉరేసుకుని కనిపించింది. నిమ్స్ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకకరించారు.

ఆన్‌లైన్‌లో పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో మోసం

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి16 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో పార్ట్‌టైమ్ జాబ్ అంటూ ఎస్ఎంఎస్ పెట్టి విడతల వారీగా భారీగా డబ్బు స్వాహా చేసిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డిగూడలోని వేంకటేశ్వర పీజీహాస్టల్‌లో ఉంటున్న ఏ.ఎల్లారెడ్డి షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్‌గా పని చేస్తున్నాడు. అయితే ఈనెల 2వతేదీ పూజాసింగ్ అనే పేరుతో పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో ఎస్ఎంఎస్ వచ్చింది. తరువాత జాబ్ గురించి తెలపాలని తిరిగి సమాచారం పంపాడు. మీరు కొంత డబ్బు పెడితే తాము ఇచ్చే టాస్క్ పూర్తి చేసిన తరువాత రెట్టింపు డబ్బు వస్తుందని తెలిపింది. ఎల్లారెడ్డి రూ.1,046 రూపాయలు ఆన్‌లైన్ ద్వారా పెట్టుబడి పెట్టాడు. బిజినెస్ చెయ్యాలంటే రూ.10వేలు చెల్లించాలని సూచించారు. ఎల్లారెడ్డి పదివేలు చెల్లించిన తరువాత టాస్క్ ఇచ్చారు. ఆ తర్వాత రూ.18,869 బాధితుడి అకౌంట్‌లో వేశారు. ఇదే విధంగా మరోసారి రూ.13,531 చెల్లించాడు. మరోసారి రూ.34,810 వచ్చాయి. దీంతో మీరు టాస్క్ కొనసాగించేందుకు మరో రూ.10వేలు కట్టాలని చెప్పారు ఆడబ్బు కట్టిన తరువాత మీ పాయింట్లు తక్కువగా ఉన్నాయని మరో రూ.40 వేలు మరోసారి రూ. 40 వేలు చెల్లించాడు. ఆ తరువాత మరో రూ.55,526 వెంటనే చెల్లించాలని చెప్పటంతో మోసపోయానని గ్రహించిన ఎల్లారెడ్డి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మార్పిడి చేసిన కిడ్నీలో కణితి

42 ఏళ్ల వ్యక్తికి రోబోటిక్ శస్త్రచికిత్స

పంజాగుట్ట, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): పన్నెండు సంవత్సరాల క్రితం కిడ్నీ మార్పిడి చేయించుకున్న ఓ వ్యక్తికి ప్రస్తుతం మార్చిన కిడ్నీలో ఓ కణితి ఏర్పడింది. ఎర్రమంజిల్‌లోని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)కి చెందిన ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ సి.మల్లికార్జున, డాక్టర్ ఎస్.ఎం గౌస్ రక్తనాళాల క్లాంపింగ్ లేకుండానే అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీని ఉపయోగించి విజయవంతంగా శస్త్రచికిత్స చేసినట్టు వైద్యులు శుక్రవారం తెలిపారు. రోగి త్వరగా కోలుకున్నారని, ఆయన క్రియాటినిన్ స్థాయి సాధారణ స్థితికి వచ్చిందని తెలిపారు. నగర శివారు నల్లగండ్ల ప్రాంతానికి చెందిన 43 ఏళ్ల వ్యక్తికి 2007లో రెండు కిడ్నీలు విఫలం కావడంతో అప్పట్లోనే వేరే ఆస్పత్రిలో ఆయనకు శస్త్రచికిత్స చేసి, ఒక కిడ్నీని అమర్చారు. అలా అమర్చిన కిడ్నీలో తాజాగా కణితి ఏర్పడింది. దీంతో సదరు రోగి తమను సంప్రదించాడన్నారు. అతడికి వైద్య పరీక్షలు చేయగా, కణితి ఉన్న విషయం నిర్ధారణ అయిందన్నారు. సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో కిడ్నీకి వెళ్లే రక్తనాళాలను క్లాంపింగ్ చేసి, అంటే రక్తసరఫరా ఆపేసి అప్పుడు కిడ్నీకి కోత పెట్టి కణితి తొలగించాలి.

దానివల్ల దీర్ఘకాలం ఆస్పత్రిలో ఉండాల్సిన అవసరం ఉంటుంది. కొన్నిసార్లు రక్తప్రసారం ఎక్కువ సమయం ఆగిపోవడం వల్ల కిడ్నీ వైఫల్యానికి దారి తీయొచ్చు. అందుకే అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీని ఉపయోగించి అతి చిన్న కోత పెట్టి కణితిని విజయవంతంగా తొలగించామని వైద్యులు తెలిపారు. ఈ విధానం వలన రోగి ఆస్పత్రిలో ఎక్కువ రోజులు ఉండాల్సిన అవసరం లేదన్నారు.

రెండు ఎంపీ సీట్లు మాదిగలకు ఇవ్వాలి: గజ్జెల కాంతం


దీపాదాస్ మున్షికి వినతిపత్రం ఇస్తున్న గజ్జెల కాంతం

పంజాగుట్ట, ఫిబ్రవరి16(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎస్సీ రిజర్వ్‌డ్ పార్లమెంటు నియోజకవర్గాలలో రెండు సీట్లు మాదిగలకు ఇవ్వాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం కోరారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షిని గాంధీభవన్‌లో కలిసి ఆయన వినతిపత్రాన్ని అందజేశారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మాదిగ సామాజికవర్గానికి చెందిన వారు 68 శాతం మంది ఉన్నారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ప్రజా సంఘాల జేఏసీ కీలకపాత్ర పోషించిందన్నారు. తనకు టిక్కెట్ ఇస్తే అత్యధిక మెజారిటీతో గెలిచి సోనియాగాంధీకి, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిలకు బహుమతిగా ఇస్తానన్నారు. రెండు సీట్లు మాదిగలకు ఇవ్వాలని అధిష్ఠానానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

భాషా పండితుల సమస్యల పరిష్కారానికి కృషి


సీడీని ఆవిష్కరిస్తున్న గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

పంజాగుట్ట, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో భాషా పండితుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'భాషా పండితుల గీతం' సీడీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంకేతికంగా ఎంతో ఉన్నతి సాధించినా మాతృభాషకు ఉన్న విశిష్టత ఎంతో ఉన్నతమైందన్నారు. అంతటి విశిష్టత కలిగిన భాషా పండితుల పరిస్థితి దయనీయంగా ఉండడం బాధాకరమన్నారు. వారి సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డికి అభినందన సభ నిర్వహిస్తామని పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అబ్దుల్లా అన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉమాకర్‌రెడ్డి, పార్వతి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు చంద్రశేఖర్, పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్లపల్లి తిరుమలకాంతి కృష్ణ, కోఆర్డినేటర్ అమీర్ పాషా, వనం శ్రీనివాస్, బాలాజీ.దినకర్, లక్ష్మప్ప, పీఎస్ఎస్ఎస్ శర్మ, లక్ష్మీనారాయణ, వినయ్ భాస్కర్, గేయ నిర్మాత వివేక్ భవాని, రచయిత రాంబాబు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న డీఎస్సీ అభ్యర్థులు

ఎన్నికల కోడ్ వచ్చేలోపు డీఎస్సీ ప్రకటించాలి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చేలోపే డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ డీఎస్సీ అభ్యర్థులు ఆందోళన నిర్వహించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో నాయకులు రావుల రామ్మోహన్‌రెడ్డి, హరీష్ తదితరులు మాట్లాడారు. గత ప్రభుత్వం జారీ చేసిన 5,089 టీచర్ పోస్టులకు అనుబంధ నోటిఫికేషన్ జారీ చేసి మిగతా 15 వేల పోస్టులకు సైతం నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. గతంలో 1.77 లక్షల మంది దరఖాస్తు చేశారని, అప్పట్లో దరఖాస్తు చేయని వారికి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విద్యాశాఖ అదనపు డైరెక్టర్ లింగయ్యకు అందజేశారు. ఇందులో యూనియన్ ప్రతినిధులు వీరబాబు, ఇర్ఫాన్, లక్ష్మణ్, ఆనంద్, శ్రీనివాస్, శ్రీలేఖ, సౌమ్య నగేష్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE II ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD
OS. No. 208 of 2022

Between:
M/s. OFB Tech Private Limited, O/o # 8-2-293/82/A/1264, Sai Shikha Building, 2nd Floor, Plot No 1264, Road no 36, Jubilee Hills, Near Jubilee Hills Check Post, Hyderabad. ... Plaintiff

And

M/s. Sri Durga Dry Fruits Private Limited, & Others ...Defendants

To,
1.M/s. Sri Durga Dry Fruits Private Limited, O/o # 8-3-168/M/4/A, Ground Floor, Serwell Co-Opwerative Society , Moti Nagar, Hyderabad
2. Mr. Simhachalam Koti, S/o Late Koti Asirayya, O/o # 8-3-168/M/4/A, Ground Floor, Serwell Co-Opwerative Society, Moti Nagar, Hyderabad.
3. Muddamma Koti W/o. Simhachalam Koti, O/o # 8-3-168/M/4/A, Ground Floor, Serwell Co-Opwerative Society, Moti Nagar, Hyderabad.

Please take notice that the Plaintiff has filed the above OS No. 208 of 2022 against you No.1 to 3 for recovery of money. It is hereby called upon to take Notice that my client M/s. OFB Tech Private Limited, O/o# 8-2-293/82/A/1264, Sai Shikha Building, 2nd Floor, Plot No 1264, Road No 36, Jubilee Hills, Near Jubilee Hills Check Post, Hyderabad- 500033 Rep by its Authorised Signatory Mayank Tahenguria, filed a Original Suit numbered as **OS No. 208 of 2022** against your company before the Hon'ble II ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT at HYDERABAD. The said OS is posted to **22-02-2024 for hearing at 10:30 Hrs** and that you would have to appear in person or through an Advocate before the Court to defend your case. Please note that in the event you fail to appear on the said date of hearing, the Hon'ble Court may proceed further to pass appropriate orders in your absence in above Suit.

//By Order of Hon'ble II ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT at HYDERABAD //

Shri.A.Chandra Shaker, Advocate, Flat No.203, II Floor, Opp. Lane to Police Officers Mess, Ivory Towers, Masabtank, Hyderabad-28 Mobile: +91-9949071066



మోకాలి శస్త్ర చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద మహిళ నఫీజ్ బేగంకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన 90వేల రూపాయల ఎల్‌ఓసీ పత్రాన్ని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో బాధితురాలికి అందజేశారు. మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణగౌడ్ ఉన్నారు. - మారేడ్‌పల్లి, ఆంధ్రజ్యోతి

బీజేపీలో చేరిన చంద్రశేఖర్‌రావు



చంద్రశేఖర్‌రావుకు పార్టీ కండువా కప్పుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

చిలకలగూడ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ డివిజన్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మేకల చంద్రశేఖర్‌రావు (ఇంద్రన్న) శుక్రవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి చంద్రశేఖర్‌రావుకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు.

కన్నతల్లి లాంటి పార్టీని వీడను

● మెట్టుగూడ కార్పొరేటర్ సునీత



విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ సునీత

చిలకలగూడ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): కన్న తల్లి లాంటి బీఆర్‌ఎస్ పార్టీని ఎట్టి పరిస్థితుల్లో వీడే ప్రసక్తే లేదని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత తెలిపారు. శుక్రవారం పార్టీ డివిజన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పార్టీ మారుతున్నట్లు తనపై వస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని, కాంగ్రెస్ పార్టీలో చేరాలని అందుకు తగిన ప్రతిఫలం, భవిష్యత్తు రాజకీయ ప్రయోజనం ఉంటుందని గుర్తు తెలియని వ్యక్తులు తనని సంప్రదించారని తెలిపారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ పటిష్టంగా ఉందని ఆయన వెంటనే తన రాజకీయ ప్రస్థానం కొనసాగుతుందని తెలిపారు. బీఆర్‌ఎస్ తనకి రాజకీయ బిక్ష పెట్టిందని కన్న తల్లి లాంటి పార్టీని వీడేదేలేదని తెలిపారు.

చిలకలగూడ ఇన్‌స్పెక్టర్‌గా అనుదీప్ బాధ్యతల స్వీకరణ



ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న అనుదీప్

బౌద్ధనగర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బి.అనుదీప్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. 2004వ బ్యాచ్‌కు చెందిన అనుదీప్ నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై చిలకలగూడకు వచ్చారు. జిల్లాల్లో వివిధ పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహించారు. చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లో ఇప్పటి వరకు పనిచేసిన ఇన్‌స్పెక్టర్ మట్టంరాజు సైబర్‌క్రైమ్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్‌గా బి.అనుదీప్ మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడుతానని, నేరాల నియంత్రణకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ముఖ్య కూడళ్లలో నిరంతరం బందోబస్తును ఏర్పాటుచేస్తామని, సీసీ కెమెరాలు లేనిచోట నూతన వాటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

కులగణన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టడం పట్ల డిప్యూటీ మేయర్ హర్షం



తార్నాక, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం కుల గణన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టడం పట్ల జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం తార్నాకలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కులగణన చేపట్టడం వల్ల బడుగు బలహీనవర్గాల ప్రజలకు చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. కులగణనను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.



అడ్డగుట్టలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆటో డ్రైవర్లు

రవాణా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

● ఆటో డ్రైవర్లు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రవాణా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అడ్డగుట్ట నుంచి సికింద్రాబాద్, సికింద్రాబాద్ నుంచి అడ్డగుట్ట వైపు వెళ్లే షేరింగ్ ఆటోలతో పాటు ప్యాసింజర్ల ఆటోలు రాకుండా ఆటో డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తుకారాంగేట్ భగత్‌సింగ్ ఆటో యూనియన్ అధ్యక్షుడు చిన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలపై బంద్ నిర్వహిస్తున్నామన్నారు. రవాణా చట్టాన్ని వెంటనే రద్దు చేసి ఆటో డ్రైవర్లకు రావాల్సిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలన్నారు. డిమాండ్ల సాధన కోసం ప్రతి ఆటో డ్రైవర్ సమ్మెలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ ఆటో డ్రైవర్లు సలీం, శ్రీనివాస్, కైలాష్, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నామాలగుండు రహదారిపై మురుగు



నామాలగుండు చౌరస్తాలో ప్రధాన రహదారిపై పారుతున్న మురుగు

బౌద్ధనగర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ నామాలగుండు చౌరస్తాలో ప్రధాన రహదారిపై మూడు రోజులుగా మ్యాన్‌హోల్స్ లీకేజీ అయి మురుగునీరు పారుతోంది. దీంతో పాదచారులు, వాహనదారులు, ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు చెరువును తలపించేలా రోడ్డుమీద నిలిచిపోవడంతో మహిళలు, విద్యార్థులు ఆ మురుగునీటిలోనే నడుచుకుంటూ వెళ్తున్నారు. మ్యాన్‌హోల్స్ నుంచి మురుగునీరు అంతా కూతవేటు దూరంలో ఉన్న జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయం డౌన్‌లోకి వెళ్తుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో రథసప్తమి వేడుకలు

తిరుమలగిరి, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): రథసప్తమిని పురస్కరించుకొని శుక్రవారం తిరుమలగిరిలోని రంగనాథస్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం గణపతి హోమం, సూర్య నారాయణ హోమం, మధ్యాహ్నం అన్నదానం లాంటి కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం పసుపు, కుంకుమ ప్రత్యేక పూజల అనంతరం భజనలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ సీనియర్ నాయకులు మురారి, మల్క కొమురయ్యలు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అధ్యక్షుడు మధు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రాజు, కోశాధికారి తులసిరాజన్, ప్రధాన కార్యదర్శి బాబురావులు అన్ని ఏర్పాట్లు చేశారు.



రంగనాథస్వామి ఆలయంలో హారతి ఇస్తున్న పూజారి



చిక్కుడు ఆకులతో అందంగా తీర్చిదిద్దిన రథం

సూర్యదేవాలయంలో..

తిరుమలగిరి గ్రామంలోని సూర్యదేవాలయంలో రథసప్తమి సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు జరిగాయి. కంటోన్మెంట్ బోర్డ్ 7వ వార్డ్ మాజీ సభ్యులు ప్యారసాని శ్యాంకుమార్, భాగ్యశ్రీలు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ 7వ వార్డ్ ఉపాధ్యక్షుడు యశ్వంత్‌కుమార్, పాండు, బీసీసెల్ వైస్ ప్రెసిడెంట్ ఉమేష్, సోషల్ మీడి యా కన్వీనర్ రాజారెడ్డి, ఉపాధ్యక్షురాలు అనురాధారెడ్డి పాల్గొన్నారు.



సూర్యభగవాన్ ఆలయం వద్ద దర్శనానికి బారులు తీరిన భక్తులు

చిలకలగూడ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): రథసప్తమి వేడకలను శుక్రవారం చిలకలగూడ వాసులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సూర్య భగవానుడు ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత, రథసప్తమి పర్వదినం పరస్కరించుకుని భక్తులు శుక్రవారం ఉదయం జిల్లేడు ఆకులను శిరస్సు, భుజం, తలపై పెట్టుకుని తల స్నానం ఆచరించి, భక్తి శ్రద్ధలతో ఆదిత్య హృదయం పఠించి, చిక్కుడు ఆకులతో రథం తయారు చేసి సూర్య భగవానుడికి ప్రీతి పాత్రమైన బియ్యం పాయసం నివేదన గావించారు. ఇళ్ల ముందు రథం ముగ్గు అందంగా తీర్చిదిద్దారు.

నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలి

● సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



ధర్నా కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు

సనత్‌నగర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సమ్మెకు నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులు, సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మద్దతు తెలిపారు. శుక్రవారం కార్మిక, రైతు సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ నిమ్స్‌లో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాలడుగు భాస్కర్ హాజరై ప్రసంగించారు. ఎన్నికలకు ముందు బీజేపీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు కా లేదని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ప్రతీ సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇ స్తామని చేసిన వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహులు మాట్లాడుతూ.. నిమ్స్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇందిరాపార్కు వద్ద జరగనున్న మహాధర్నాలో నిమ్స్ కాంట్రాక్టు కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని తెలిపారు. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్, నిమ్స్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షుడు ఎం.వెంకటేష్‌తో పాటు పలువురు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.



ఇళ్లలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు ఈఎస్‌ఐ, పీఎఫ్ ఇవ్వాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని శుక్రవారం అడ్డగుట్ట ఇంటి పనివారల సంఘం ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకురాలు లలితమ్మ, వసంతలక్ష్మి, రమ, ఫాతిమా, వరలక్ష్మి, సీఐటీయూ నాయకులు అజయ్‌బాబు, చేతి వృత్తుల సంఘం సికింద్రాబాద్ జోన్ నాయకుడు ఎం. గపాల్, బంధులాల్ పాల్గొన్నారు.
- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి

ఆన్‌లైన్‌లో పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో మోసం

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో పార్ట్‌టైమ్ జాబ్ అంటూ ఎస్‌ఎంఎస్ పెట్టి విడతల వారీగా భారీగా డబ్బు స్వాహా చేసిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డిగూడలోని వేంకటేశ్వర పీజీ హాస్టల్‌లో ఉంటున్న ఏ.ఎల్లారెడ్డి షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్‌గా పని చేస్తున్నాడు. అయితే ఈనెల 2వ తేదీ పూజాసింగ్ అనే పేరుతో పార్ట్‌టైమ్ జాబ్ అని అతడి మొబైల్‌కు ఒక టెలిగ్రామ్ ఎస్‌ఎంఎస్ వచ్చింది. తరువాత జాబ్ గురించి తెలుపమని తిరిగి సమాచారం పంపాడు. మీరు కొంత డబ్బు పెడితే మేము ఇచ్చే టాస్క్ పూర్తి చేసిన తరువాత రెట్టింపు వస్తుందని తెలిపింది. అప్పటి నుంచి తరుచుగా ఆమె లింక్‌లు పెడుతూ వస్తుంది. దీంతో ఎల్లారెడ్డి రూ.1,046 రూపాయలు ఆన్‌లైన్ ద్వారా పెట్టుబడి పెట్టాడు. మీరు టెలిగ్రామ్ సభ్యులు అయ్యారు. మీరు బిజినెస్ చెయ్యాలంటే రూ.10వేలు చెల్లించాలని సూచించారు. ఇతను పదివేలు చెల్లించిన తరువాత టాస్క్ ఇచ్చారు ఆ టాస్క్ పూర్తి చేసిన తరువాత ఇతనికి ఒక స్క్రీన్‌షాట్ పెట్టారు. రూ. 18,869 మీ అకౌంట్‌లో పడ్డాయి చెక్ చేసుకోండి అని ఉంది. ఆ డబ్బులు అకౌంట్‌లో పడటంతో పడ్డాయని చెప్పాడు. ఇదే విధంగా మరో సారి పదివేలు, రూ.13,531 చెల్లించాడు. మరో సారి రూ.34,810 పడ్డాయి. దీంతో మీకు ఈ జాబ్ కొనసాగించేందుకు మరో రూ.10వేలు కట్టాలని చెప్పారు. ఆ డబ్బు కట్టిన తరువాత మీ పాయింట్లు తక్కువగా ఉన్నాయి మరో రూ.40 వేలు కడితే వంద పాయింట్లకు వస్తారు అప్పుడు మరింత ఆదాయం ఉంటుందని చెప్పటంతో రూ.40 వేలు చెల్లించాడు. ఆ తరువాత మరో రూ.55,526 వెంటనే చెల్లించాలని చెప్పటంతో అనుమానించిన ఎల్లారెడ్డి తను మోసపోయానని గ్రహించి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



జాబ్‌మేళాలో పాల్గొన్న పలు సంస్థల ప్రతినిధులు

డాన్‌బాస్కో జాబ్‌మేళాలో 52 మందికి ఆఫర్

సనత్‌నగర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజ్, నేషనల్ కేరీర్ సర్వీస్, డాన్‌బాస్కో సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 52 మందికి ఉద్యోగాలు వచ్చాయని నిర్వాహకులు ఇనాన్‌వాజ్ తెలిపారు. సెయింట్ థెరిసా చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాబ్‌మేళాలో 8 సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారని, ఇంటర్వ్యూలకు వచ్చిన 110 మందిలో 52 మందికి నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ జాబ్‌మేళాలో బీఎస్‌ఎకే డైరెక్టర్ శరత్, కె.విజయ్ కుమార్‌లతోపాటు నిరుద్యోగులు పాల్గొన్నారు.



ఎస్‌పీఆర్‌హిల్స్‌లో సనాతన్ ధర్మగోశాల వద్ద మనుమడితో ఆవుదూడకు మేత వేస్తున్న మంత్రి కొండా సురేఖ

గోశాలను సందర్శించిన మంత్రి కొండా సురేఖ

యూసుఫ్‌గూడ : రహ్మత్‌నగర్ ఎస్పీఆర్‌హిల్స్ ప్రతిభానగర్‌లోని సీతారామాంజనేయస్వామి దేవాలయాన్ని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ సందర్శించారు. శుక్రవారం ఉదయం ఆలయానికి వచ్చిన ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులు ఆలయ అభివృద్ధి గురించి కోరగా ఆలయానికి కమిటీ వేయాలని ఆ తరువాత అభివృద్ధి విషయంలో సహకారం చేస్తామని తెలిపారు. అనంతరం ఆలయం పక్కనే ఉన్న సనాతనధర్మ గోశాలలో ఆవులకు మేత వేశారు. తన మనుమడితో ఆవు దూడకు మేత అందిస్తూ గడిపారు.

నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీగా శంకర్‌రాజు



శంకర్‌రాజు

బేగంపేట, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీగా శంకర్‌రాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బేగంపేట టీటీఐ ఏసీపీగా ఉన్న ఆయన బదిలీపై రాగా ఇక్కడ విధులు నిర్వహించిన ఏసీపీ మధుసూదన్ చౌటుప్పల్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శంకర్‌రాజు మాట్లాడుతూ.. సికింద్రాబాద్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చేయడంతో పాటు ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా క్రింది స్థాయి అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటానన్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవన్నారు.

ఆన్‌లైన్‌లో రూ.96 వేలు కాజేశారు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఉద్యోగి అకౌంట్ నుంచి 96,200 రూపాయలు ఆన్‌లైన్‌లో నేరగాళ్లు కాజేశారు. ఈ సంఘటనపై మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కళ్యాణ్‌నగర్ వెంచర్-1 ఆల్ఫా స్కూల్ ఎదురుగా నివాసం ఉండే కూచిమంచి సత్యనారాయణమూర్తి రిటైర్డ్ విద్యుత్ శాఖ ఉద్యోగి. జనవరి 24వ తేదీ సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో అతడి అకౌంట్ నుంచి రూ.96,200 ట్రాన్స్‌ఫర్ అయినట్లు ఎస్‌ఎంఎస్ వచ్చింది. దీంతో సత్యనారాయణ మూర్తి ఐసీఐసీఐ బ్యాంకుకు వెళ్లి విచారించగా అది ఫ్రాడ్ ట్రాన్‌జక్షన్ జరిగినట్లు నిర్ధారణ అయింది. దీంతో సైబర్ క్రైం పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు. దీనిపై మధురానగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బ్లేడ్‌తో కోసుకుని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

బాధితుడి పరిస్థితి ఆందోళనకరం?



బాధితుడికి వైద్యం చేస్తున్న అంబులెన్స్ సిబ్బంది

అడ్డగుట్ట, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ రెజిమెంటల్‌బజార్‌లోని గండిమైసమ్మ ఆలయం వద్ద శుక్రవారం మహారాష్ట్రకు చెందిన గుర్తుతెలియని వ్యక్తి బ్లేడ్‌తో గాయపరచుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతడ్ని గమనించిన స్థానికులు గోపాలపురం పోలీసులకు సమాచారం ఇవ్వగా అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఆరోగ్యపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది. అతడి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

రెజిమెంటల్‌బజార్‌లో రక్తమాఫియా...

బతుకుదెరువు కోసం ఒడిశా, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే యువత రెజిమెంటల్ బజార్‌లోని డార్మిటరీలు, లాడ్జిల్లో బస చేస్తారు. నగరంలోని కొన్ని మెడికల్ ల్యాబ్ నిర్వాహకులు వీరితో ఒప్పందం కుదుర్చు కుంటారు. పది రోజుల్లో ఆరుసార్లు రక్తం ఇచ్చినందుకు ఒక్కొక్కరికి రూ.40 వేలు ఇస్తారు. కొద్ది నెలలుగా ఇక్కడ రక్త మాఫియా వ్యాపారం జోరుగా సాగుతోంది. ఈ విషయంపై గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కొందరు స్థానికులు ఆరోపించారు. మహారాష్ట్రకు చెందిన గుర్తుతెలియని యువకుడు ఒప్పందం ప్రకారం రక్తం ఇచ్చినా డబ్బు ఇవ్వలేదన్న బాధతో శుక్రవారం బ్లేడుతో కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిసింది. బతుకుదెరువు కోసం వచ్చే యువత రక్త మాఫియా చేతికి చిక్కుతున్నారు.

ఆయుర్వేద వైద్యుడి మరో మోసం

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆయుర్వేద మందులతో పక్షవాతం పూర్తిగా తగ్గుతుందని, లేనిపక్షంలో డబ్బు తిరిగి ఇస్తానని రూ.2.83 లక్షలు తీసుకుని పరారైన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మోతీనగర్ స్నేహపురికాలనీలోని సాయిశ్రీనివాస నెస్ట్‌లో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి షేక్ ఖాజావలి, సుభాన్‌బీ దంపతులు ఉంటున్నారు. సుభాన్‌బీకి 2022లో బ్రెయిన్ హ్యామరేజి రావటంతో శస్త్రచికిత్స నిర్వహించారు. అప్పటి నుంచి ఆమెకు కాళ్లు, చేతులు, నోరు పని చేయకపోవంతో మంచపైనే జీవనం సాగిస్తుంది. ఈ నేపథ్యంలో ఆరు నెలల క్రితం రామయ్య అనే వ్యక్తి ఆయుర్వేద మందులతో పక్షవాతం తగ్గుతుందని ఖాజావలికి తెలిపారు. మరుసటి రోజు శంకరయ్య అనే వ్యక్తి ఖాజావలి ఇంటికి వచ్చి మందులతో పక్షవాతం పూర్తిగా తగ్గుతుందని కొంబ్బరి నూనె, కరివేపాకు తదితరాలతో ఆయిల్ వేడిచేసి ఒక గిన్నెలో తీసుకుని దానితో కళ్యాణ్‌నగర్ చౌరస్తాలోని బాలాజీ ఆయుర్వేద షాపుకు ఖాజావలిని తీసుకెళ్లాడు. అక్కడ ఆనంద్ అనే వ్యక్తిని పరిచయం చేశాడు. ఆయుర్వేద మందులతో పక్షవాతం పూర్తిగా తగ్గిపోతుందని, తగ్గకపోతే డబ్బు తిరిగి ఇస్తానని ఆనంద్ నమ్మబలికాడు. దీంతో ఖాజావలి మందులు కోసం తన భార్య నగలు తాకట్టుపెట్టి రూ.2,83,500 చెల్లించి మందులు తీసుకున్నాడు. రెండు నెలలు వాడినా ఫలితం లేకపోగా తన భార్య సుభాన్‌బీ మరింత నీరసపడిపోయింది. దీంతో వారికి ఫోన్ చేయగా వేరే ప్రాంతంలో ఉన్నానను తరువాత కలుస్తానని చెప్పాడు. మూడు నెలలు దాటినా ఎలాంటి సమాచారం లేదు. దీంతో బాలాజీ ఆయుర్వేద దుకాణం వద్దకు వెళితే మూసేసి ఉంది. చుట్టుపక్కల వారిని అడిగితే రెండు నెలల నుంచి దుకాణం తెరవడం లేదని తెలిపారు. తాను మోసపోయానని తెలుసుకున్న ఖాజావలి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. కాగా ఆనంద్ అనే ఆయుర్వేద వైద్యుడు మోసం చేశాడని మూడో ఫిర్యాదు కావటం గమనార్హం.

ఎన్నికల కోడ్ వచ్చేలోపు డీఎస్సీ ప్రకటించాలి



పాఠశాల విద్యాశాఖ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న డీఎస్సీ అభ్యర్థులు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చేలోపే డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ డీఎస్సీ అభ్యర్థులు ఆందోళన నిర్వహించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో నాయకులు రావుల రామ్మోహన్‌రెడ్డి, హరీష్ తదితరులు మాట్లాడారు. గత ప్రభుత్వం జారీ చేసిన 5,089 టీచర్ పోస్టులకు అనుబంధ నోటిఫికేషన్ జారీ చేసి మిగతా 15వేల పోస్టులకు సైతం నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. గతంలో 1.77లక్షల మంది దరఖాస్తు చేశారని, అప్పట్లో దరఖాస్తు చేయని వారికి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. టెట్ అర్హత ఉన్న వారందరికీ డీఎస్సీ అనుబంధ నోటిఫికేషన్‌లో అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విద్యాశాఖ అదనపు డైరెక్టర్ లింగయ్యకు అందజేశారు. ఇందులో యూనియన్ ప్రతినిధులు వీరబాబు, ఇర్ఫాన్, లక్ష్మణ్, ఆనంద్, శ్రీనివాస్, శ్రీలేఖ, సౌమ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ హత్య కేసులో నిందితురాలు హిమాంబిపై ఫిర్యాదు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ హత్య కేసులో నిందితురాలైన హిమాంబి, ఆమె కుమార్తె నాజీమా మోసంపై ఓ వ్యాపారి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కడప జిల్లాకు చెందిన బత్తిని ధర్మారెడ్డి వ్యాపారి. రియల్టర్ సింగోటి రాము హత్య కేసులో నిందితురాలైన హిమాంబి లక్ష్మీనరసింహనగర్‌లో ఉన్న 60 గజాల స్థలంలోని తన ఇంటిని అమ్మకానికి పెట్టింది. 2020లో ధర్మారెడ్డి ఆ ఇంటిని కొనుగోలు చేశాడు. ఆ తర్వాత కరోనా రావడంతో మూడు నెలలు ఉండడానికి అవకాశం ఇవ్వాలని హిమాంబి ఆమె కుమార్తె నజీమా కోరారని, ఇంటి అద్దె కూడా చెల్లిస్తామని చెప్పారన్నారు. తరువాత ఇల్లు ఖాళీ చేయకపోగా తనను దూషించడం మొదలు పెట్టారని తెలిపారు.

దీంతో ధర్మారెడ్డి కోర్టును ఆశ్రయించాడు. కోర్టు ఆదేశాల మేరకు పోలీస్ బందోబస్తు మధ్య ఇంటిని ఖాళీ చేయించేందుకు ప్రయత్నించగా రౌడీషీటర్ల సాయంతో హిమాంబి ఇంటిని ఖాళీ చేయలేదు. ప్రస్తుతం హత్య ఉదంతం అనంతరం హిమాంబి, ఆమె కుమార్తె నాజీమా లీలలు బయటకు రావడంతో తనకు న్యాయం చేయాలని ధర్మారెడ్డి పోలీసులను ఆశ్రయించాడు.